# జ్ఞానేంద్రియాలు

1. జ్ఞానేంద్రియాలు సమాచారాన్ని ఏ రూపంలో మెదడుకు పంపుతాయి?

జ. విద్యుత్ తరంగాల రూపం

2. జ్ఞానేంద్రియాలు సమాచారాన్ని కణాల ద్వారా గ్రహిస్తాయి కాబట్టి వీటిని ఏమంటారు?

జ. గ్రాహక కణాలు (లేదా) గ్రాహకాలంటారు

3. అనేక గ్రాహకాలు కలిసి ఏర్పరిచేది?

జ. జ్ఞానాంగాన్ని

4. ప్రాణంతో ఉండే జీవులు పరిసరమార్పులకు జ్ఞానేంద్రియాల సహాయంతో చూపే అనుక్రియలు?

జ. క్షోభ్యత

5. శరీర సమతాస్థితిని కనుగొని కాపాడడానికి గ్రాహకాలు అదనంగా ఏ జ్ఞానేంద్రియాల్లో కలవు?

జ. చెవిలో

## కన్ను

6. బైనాక్యులర్ విజన్ అంటే?

జ. రెండు కళ్లు ఏకకాలంలో ఒకే వస్తువుని చూసి వేర్వేరు ప్రతిబింబాలు ఏర్పరచడం

7. అశ్రు గ్రంథులు అశ్రునాళం ద్వారా వేటితో సంబంధం కల్గి ఉంటాయి?

జ. ముక్కుతో

8. కన్ను బయటి పొర?

జ. దృఢస్తరం

9. కన్ను రెండో పొర ?

జ. రక్తఫటలం

10. కంటిలోని జ్ఞానభాగం ?

జ. నేత్రపటలం

11. కంటి కనుగుంతల్లో ఉన్న కనుగుడ్డును కదపడానికి తోడ్పడే కండరాల సంఖ్య?

జ. 6

SAKSHI

12. దృఢస్తరం కంటి ముందు భాగంలో వేటిని ఏర్పరస్తుంది?

జ. శుక్లపటలం

13. కంటి పొరని తడిగా ఉంచి కాపాడేది?

జ. అశ్రు గ్రంధిస్రావం

14. కంటిలో శుక్లపటలం కింద ఉండే ముఖ్యభాగం?

జ. కనుపాప

15. కనుపాప మధ్యలో గుండ్రంగా ఉండే రంధ్రం?

జ. తారక

16. చీకటిలో కనుపాప వ్యాకోచిస్తే తారక స్థితి?

జ. పెద్దదవుతుంది

17. కనుపాప, తారకల పనిని కెమెరాలో దేనితో పోల్చవచ్చు?

జ. డయాఫ్రమ్‌తో

18. కంటిపొరలో ఉండే వర్ణక పదార్థం?

జ. నలుపు, బూడిదరంగు, పసుపు, నీలంరంగు

19. కంటి కటకాన్ని దాని స్థానంలో ఉంచే కండరాలు?

జ. శైలికామయ కండరాలు

20. కంటికి ముందంగా ఉన్న చిన్న గదిని ఏమంటారు?

జ. నేత్రోదక కక్ష

21. నేత్రోదక కక్షతో ఉండే జెల్లీలాంటి పదార్థం?

జ. నేత్రోదయం

22. కంటి ముఖ్యమైన కంటిలోపల గది?

జ. కాచవత్ కక్ష

23. కాచవత్ కక్షలో జెల్లిలా ఉండే పదార్థం?

జ. తర్పకం

24 ప్రతి కంటిలో ఉండే నేత్రపట కణాల సంఖ్య ?

జ. 14 కోట్లు

25. దండాలు, కోనులు అనేవి?

జ. నేత్రపటలంలోని కణాల రకాలు

26. దండాలు, కోనుల నిష్పత్తి?

జ. 15 :1

27. దండాల్లోని ఎర్రటి వర్ణకపదార్థాన్ని ఏమంటారు?

జ. విజువల్ పర్పుల్ లేక రొడాప్సిన్

28. రొడాప్సిన్ ఏర్పడటానికి అవసరమైన విటమిన్?

జ. విటమిన్-ఎ

29. దండాల్లో చీకటి రాత్రుల్లో వస్తువులన్నీ ఒకే రంగులో కనిపించడానికి కారణం?

జ. అతి తక్కువ కాంతిని గ్రహించే శక్తి ఉండటం వల్ల

30. తారకకు ఎదురుగా ఉండే నేత్రపటల భాగంలో కోనుల సంఖ్య ఎక్కువ కాబట్టి ఈ భాగాన్ని ఏమంటారు?

జ. ఎల్లో స్పాట్ లేదా ఫోలియా

31. ఓ వస్తువు నుంచి వచ్చే కాంతి కిరణాలు కంటిలో ప్రతిబింబం ఏర్పడే క్రమం?

జ. శుక్లపటలం తారక కటకం నేత్రపటలం

32. నేత్రపటలం మీద ఏర్పడే ప్రతిబింబం ఎలా ఉంటుంది?

జ. తలకిందులుగా ఉండి, వస్తువు కంటే చిన్నది

33. కంటి నుంచి వార్తలను మెదడుకు చేరవేసేది?

జ. దృక్‌నాడి

34. నేత్రపటలంలో దండాలు, కోనులుండని భాగాన్ని ఏమంటారు?

జ. అంధచుక్క

35. కంటి భాగంలో ప్రతిబింబం ఏర్పడని భాగం?

జ. అంధచుక్క

36. ఏవి కలిసే చోట దండాలు కోనులు ఉండవు?

జ. నేత్రస్తరం, దృక్‌నాడి

37. నేత్రపటలానికి ముందు ప్రతిబింబం ఏర్పడితే ఆలోపం?

జ. మయోపియా (లేక) హ్రస్వదృష్టి

38. నేత్రపటలానికి వెనకగా ప్రతిబింబం ఏర్పడితే ఆలోపం?

జ. దీర్ఘదృష్టి

39. ఫోలియాలో ఎక్కువ సంఖ్యలో ఉండే కణాలు?

జ. కోనులు

## చెవి

40. చెవిలో అతి క్లిష్టమైన భాగం ఎక్కడ ఉంటుంది?

జ. కపాలంలో చిన్న ఎముక పెట్టెలో

41. బయటకు కనిపించే చెవి భాగం?

జ. చెవి దొప్ప

42. కూటకం, దాగలి, కర్ణాంతరస్తి అనే ఎముకలు ఉండే చెవి భాగం?

జ. మధ్య చెవి

43. మధ్య చెవి కుహరం, నోటి కుహరంలో వేటితో సంబంధాన్ని కలిగి ఉంటుంది?

జ. యూస్టాషియన్ నాళంతో

44. వినడంలో అసలు పాత్ర వహించేది?

జ. లోపలి చెవి

45. అస్థి గహనం ఏద్రవంతో నిండి ఉంటుంది?

జ. పరిలసిక ద్రవం

46. త్వచాగహనంలో ఉండే ద్రవం?

జ. అంతరలశిక ద్రవం

47. పేటిక, అర్ధవర్తుల కుల్యాలు, కర్ణావర్తం అనేవి దేన్ని సూచిస్తాయి?

జ. త్వచాగహనంలోని భాగాలు

48. శరీర సమతాస్థితిని కాపాడటంలో ముఖ్యపాత్ర వహించేవి?

జ. పేటిక, అర్ధవర్తుల కుల్యాలు

49. వినడంలో ప్రముఖ పాత్ర వహించేది?

జ. కర్ణావర్తం

SAKSHI

50. శబ్ద తరంగాలను గ్రహించే గ్రాహకాలు ఎక్కడ ఉంటాయి?

జ. బేసిలార్ త్వచంలో

51. పెద్ద చప్పుళ్లు కపాలంలోని ఎముకల ద్వారా లోపలి చెవిని చేరడాన్ని ఏమంటారు?

జ. బోనీ కండక్షన్

52. మనిషి నిమిషానికి వినగలిగే శబ్ద తరంగాలు?

జ. 16 నుంచి 40,000 మధ్య

53. శ్రవణనాడి వార్తలను ఎక్కడి నుంచి ఎక్కడికి చేరవేస్తుంది?

జ. చెవుల నుంచి మెదడుకు

54. శబ్ద తరంగాలు కర్ణభేరిని తాకగా ఏర్పడిన ప్రకంపనాలు అంతరలశిక ద్రవానికి ఎలా చేరతాయి?

జ. కర్ణాస్థుల ద్వారా

55. ధ్వని తరంగాలు చెవి నుంచి మెదడుకు చేరే క్రమం?

జ. శబ్దం → కర్ణభేరి → ప్రకంపనాలు → అంతరలశిక ద్రవం → శైలికలు → విద్యుత్ ప్రవాహాలు → శ్రమనాడి → మెదడు

## ముక్కు

56. రుచిని, వాసనని గ్రహించే గ్రాహకాలు?

జ. రసాయన గ్రాహకాలు

57. ఏ పదార్థాల రుచిని, వాసనను గ్రహించలేము ?

జ. నీటిలో కరగని పదార్థాలవి

58. ఘ్రాణ గ్రాహకాలు వాసనను గుర్తిస్తాయి. అవి ఉండేచోటు?

జ. ముక్కులో

59. ముక్కులో కింది భాగంలో ఉండే కుహరం?

జ. అలిందం

60. వాసన నుంచి వచ్చే విద్యుత్ ప్రవాహాన్ని మెదడుకు చేరవేసేది?

జ. ఘ్రాణనాడి

61. నాశికా కుహరాన్ని ఆవరించి ఉండేది?

జ. శ్లేష్మ స్థరం

## నాలుక

62. చేపలు, అకశేరుకాల్లో నాలుకపై ఉండాల్సిన జిహ్వాగ్రాహకాలు ఎక్కడ ఉంటాయి?

జ. శరీరం మీద

63 నాలుక మీద ఉండే రుచికళికలు ?

జ. 4

64. రుచిని గ్రహించే గ్రాహకాలు?

జ. జిహ్వ గ్రాహకాలు

65. ముక్కు కుహరం పైభాగాన్ని ఏమంటారు?

జ. నాసికా కుహరం

66. రుచి కళికల్లో ఉండే కుహరం ఉన్న రంధ్రం?

జ. జిహ్వ రంధ్రం

67. నాలుకపై ఉన్న సమాచారాన్ని మెదడుకు చేరవేసేది?

జ. గ్రాహక కణాలకుండే నాడీ తంతువులు

## చర్మం

68. యుక్త వయస్సు వారిలో శరీరాన్ని కప్పి ఉంచే చర్మ ఉపరితల వైశాల్యం?

జ. ఒకటిన్నర చదరపు కిలోమీటర్లు

69. మానవ శరీరంలో అతిపెద్ద అవయవం?

జ. చర్మం

70. చర్మ మందం కంటి రెప్పల మీద 1/2 మి.మి అయితే అరికాళ్లలో ఎంత మందం ఉంటుంది?

జ. 1/2 సెం.మీ

71. పక్షుల్లో, క్షీరదాల్లో శరీరమంతటా ఉష్ణాన్ని సమానస్థాయిలో ఉండేటట్లు చేసేది?

జ. చర్మం

72. వయస్సు మళ్లిన వారిలో చర్మం వదులై మడతలు పడటానికి కారణం?

జ. అంతశ్చర్మం తంతువులు సాగే గుణం కోల్పోవడం

SAKSHI

73. అంతశ్చర్మంలో నిల్వ ఉన్న కొవ్వు నిల్వల ప్రయోజనం?

జ. శక్తికోసం, చలికాలంలో ఉష్ణాన్ని బయటకు పోనివ్వదు

74. చర్మంలో నిర్జీవ కణాలుండే పొర?

జ. బాహ్యచర్మంలోని కార్నియమ్

75. నిర్జీవ కణాల్లో ఉండే ప్రొటీన్ (కార్నియమ్ పొరలో)

జ. కెరాటిన్

76. గోళ్లు, రోమాలు, కొమ్ముల్లో ఉండే ప్రొటీన్?

జ. కెరాటిన్

77. చర్మం మీద ఉండే రోమాల రంగుకు కారణం?

జ. మెలనిన్ అనే వర్ణక పదార్థం

78. మెలనిన్ వర్ణం లేకపోతే మనుషులు తెల్లగా ఉండే వారినేమంటారు?

జ. ఆల్బినోలు

79. సూర్యరశ్మి వల్ల మెలనిన్ ఉత్పత్తి ఎక్కువై చర్మం గాఢమైన రంగు రావడాన్ని ఏమంటారు?

జ. టానింగ్

80. అతినీల లోహిత కిరణాల దుష్ఫలితాల నుంచి చర్మాన్ని రక్షించేది?

జ. మెలానిన్

81. రక్తనాళాలు, నాడీ అంతాలు, రోమాల పుటికలు ఏ చర్మంలో ఉంటాయి?

జ. అంతశ్చర్మం

82. తైల గ్రంధులు, స్వేద గ్రంధులు ఉండే చర్మ భాగం?

జ. అంతశ్చర్మం

83. వ్యక్తులను గుర్తించడానికి, దోషులను గుర్తించడానికి ఆధారం?

జ. వేలిముద్రలు

84. స్పర్శగ్రాహకాలు గుంపులుగా ఉండే చర్మం?

జ. అంతశ్చర్మం

85. చర్మంలో ఉన్న స్పర్శగ్రాహకాలు అదే పనిగా క్షోభ్యతకు లోనైతే స్పందించడం మానేసే లక్షణం?

జ. అనుకూలన

86. ఉష్ణంలో $10^0c$ నుంచి $35^0c$ వరకు మార్పులను గ్రహించే గ్రాహకాలు?

జ. శీతల గ్రాహకాలు

87. పీడనానికి సంబంధించిన గ్రాహకాలు?

జ. పాపినియస్ కణాలు

88. బాధకు స్పందించే గ్రాహకాలు?

జ. నాసీ సెప్టారు

89. స్పర్శగ్రాహకాలు ఎక్కువగా ఉన్న భాగం?

జ. వేళ్ల కొనలు, పెదవులు, కనురెప్పలు

90. శీతల గ్రాహకాలు, ఉష్ణ గ్రాహకాలుగా మారే ఉష్ణోగ్రత?

జ. $35^0c$

91. బాహ్యచర్మం లోపలిపొర?

జ. మాల్ఫీజియన్‌పొర/జననస్థరం

92. అరుగుదల వల్ల రాలిపోయిన కార్నియమ్ పొరలోని కణాలను భర్తీచేసేది?

జ. జనన స్థరం

93. సెబేషియన్ గ్రంథులు స్రవించే పదార్థం(తైలగ్రంథులు)?

జ. సెబమ్

94. రక్తంలో ఎక్కువగా ఉన్న నీటిని, సోడియం క్లోరైడ్, యూరియాను గ్రహించి విసర్జించేవి?

జ. స్వేదగ్రంథులు